ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 01.11.2024 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నమో డ్రోన్ దిది పథకం కార్యాచరణ మార్గ దర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది.
2. తెలంగాణ ప్రాంతంలో 4 అంశాల్లో జరిగిన ఆదర్శప్రాయమైన కృషికి గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఇవ్వనున్నారు.
3. హైదరాబాద్ నగరంలో శాంతి, సౌభ్రాతుత్వాలను కాపాడటానికి తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామని నగర శాంతి, సంక్షేమ సంఘ ప్రతినిధులు పునరుద్ఘాటించారు.
4. బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా తాను పాదయాత్ర చేపడతానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు.

**NAMO DRONE DIDI:**

నమో డ్రోన్ దిది పథకం కార్యాచరణ మార్గ దర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ్ ఉపాధి పథకం కింద మహిళల స్వయం సహాయాక బృందాలకు 12 వందల 61 కోట్ల రూపాయల వ్యయంతో డ్రోన్లను అందించే కేంద్ర ప్రభుత్వ పథకానికి కేంద్ర వ్యవసాయ మంత్ర్వ శాఖ ఆమోదం తెలిపింది. 2024-25 నుండి 2025-26 లో 14 వేల 500 మంది ఎంపిక చేసిన మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్లు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. మార్గ దర్శకాల ప్రకారం నమో డ్రోన్ దీదీ పథకాన్ని కేంద్ర స్థాయిలో వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శుల కమిటి సమీక్షిస్తుంది. డ్రోన్లను కొనుగోలు చేసేందుకు 80 శాతం మహిళా స్వయం

సహాయక బృందాలకు అందజేస్తారు. మహిళా స్వయం సహాయక బృందాల్లోని ఒక సభ్యురాలిని 15 రోజుల డ్రోన్ పైలట్ శిక్షణకు అందించేందుకు ఎంపిక చేస్తారు. రాష్ట్రాల్లోని ప్రముఖ ఎరువుల కంపెనీలు ఇందుకు బాధ్యత వహిస్తాయి.

**NSD**

**GOVERNOR AWARDS:**

తెలంగాణ ప్రాంతంలో 4 విభాగాల్లో విశేషంగా కృషి చేసిన వారికి గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ ను మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఇవ్వనున్నా రు. విశేష కృష్ చేసిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను అందజేయనున్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాజ్ భవన్ ఇవ్వని విధంగా ఈ అవార్డులు ఇవ్వడం ఇదే మొదటిసారి. తెలంగాణ గవర్నరు జిష్ణు దేవ్ వర్మ చొరవతో ఈ అవార్డులకు రూపకల్పన చేశారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే 'ఎట్ హోమ్ ' కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేస్తారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సంస్కృతి వంటి నాలుగు విభాగాల్లో ఈ అవార్డులు అందజేయనున్నట్లు రాష్ట్ర గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈరోజు హైదరాబాద్‌లో విలేకరులకు తెలిపారు.

(సౌండ్ బైట్-గవర్నర్ )

అవార్డు గ్రహీతలకు రెండు లక్షల రూపాయలు ప్రశంసా పత్రాన్ని , అదే విధంగా సంస్థలకు 3 లక్షల రూపాయల నగదును అందజేస్తారు. రేపటి నుంచి ఈ నెల 23 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరిస్తారు.

**MSL**

**COMMISSIONER:**

హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు కొనసాగించడానికి శాంతి, సంక్షేమ సంఘంతో నగర పోలీస్ కమిషనగర్ సివి ఆనంద్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విభిన్న వర్గాల ప్రజల మధ్య శాంతి, సుహృద్భావ భావాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన

పిలుపునిచ్చారు. పరస్పర అవగాహన, సహకారాలతో, సద్భావనలతో మసులుకుంటూ చైతన్య యుతంగా వ్యవహరించాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరంలో శాంతి, సౌభ్రాతుత్వాలను కాపాడటానికి తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామని నగర శాంతి, సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా పలు జోన్లకు సంబంధించిన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**PN**

**BC COMMISSION**

బిసి వర్గాలలో  రిజర్వేషన్లో ఎక్కువ శాతం కేటాయింపు ఉన్నవారికి నష్టం కలుగకుండా బిసి కమిషన్ చర్యలు తీసుకుంటుందని  తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈరోజు నిర్వహించిన బహిరంగ విచారణ అనంతరం  ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ   .... వివిధ కులాల అంశాలు తమ ముందుకు వచ్చాయి అన్నారు. బిసి కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు తెలుసుకోవడం కోసం ఈ గణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉందన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా తమ భాద్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని,   ఎటువంటి లేదా ఏవిధమైన ప్రలోబలకు లొంగకుండా తమ కమిషన్ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లొ బిసి కమిషన్ సభ్యులు   , ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కలెక్టర్ లు ప్రజా ప్రతిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

PTC

**SEETHAKKA:**

ప్రభుత్వ విద్యా సంస్థలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి గురుకులాలలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకుని డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతం పెంచడం పట్ల పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ప్రకట నలో  ధన్యవాదాలు తెలిపారు. నిజమైన దీపావళి బహుమతి పేరుతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులపై ప్రభుత్వం ఆర్థిక భారాన్ని

తగ్గించిందని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ఈ ఛార్జీల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివిధ సంక్షేమ శాఖలకు చెందిన కార్యదర్శులతో పాటు విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు.    విద్యార్థులకు పోషకాహారం అందేలా తక్షణం డైట్ లో మార్పులు, చేర్పులు చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను వారు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 7.65 లక్షల మంది విద్యార్థులకు ఈ ఛార్జీల పెంపుతో ప్రయోజనం చేకూరుతుంది.

**PN**

**<u>జూపల్లి కృష్ణారావు</u>**

నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.  ఈరోజు  నాగార్జునసాగర్ వద్ద  270 ఎకరాలలో విస్తరించి ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి. పాటిల్ తో కలిసి పరిశీలించారు.    నాగార్జున సాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటక శాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

పిటిసి, నల్లగొండ

**<u>కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్</u>**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా  ఈనెల 6 నుంచి 18వ తేది వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులు సంపూర్ణ  అవగాహన కలిగి ఉండాలని  మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్      పేర్కొన్నారు. ఈరోజు  కలెక్టరేట్ కార్యాలయం  లో ఆర్డీవోలు , తాసిల్దారులు,  ఎంపీడీవోలకు కలెక్టర్ సామాజిక  ,  ఆర్థిక,  సర్వే మార్గదర్శకాలపై ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.   ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలో

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.

పిటిసి, మెదక్

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని , ధరణి లో దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చుడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈరోజు గుండాల, ఆలేరు, అడ్డగూడూర్, తహసిల్దార్ కార్యాలయాలు, ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ, తసిల్దార్ తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ధరణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చూడాలని అన్నారు.

PTC, జనగామ

**KTR:**

బిఆర్ఎస్ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు. దీపావళి సందర్భంగా సామాజిక మాధ్యమం X వేదికగా ఆయన ప్రజలతో సంభాషించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై పలువురు అడిగిన ప్రశ్నలకు తారక రామారావు సమాధానమిచ్చారు. దేశ వ్యాప్తంగా ఇతర నాయకులు చేసిన ప్రయత్నాలకు స్పందిస్తూ పాదయాత్ర చేపడతానని ఒక ప్రకటనలో తెలిపారు. గంట పాటు సాగిన ఈ సంభాషణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక శాపమని తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని విమర్శించారు. అలాగే నిరుద్యోగం పెరిగిందని, వివిధ రంగాల్లో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని

ఆయన విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**PN**

**<u>మావో ల లేఖ...</u>**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , ఎమ్మెల్యే పీఏ ప్రసాద్ లను హెచ్చరిస్తూ మావోయిస్టు పార్టీ కోల్ బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ పేరిట లేఖ విడుదల చేసింది. బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన వారు అవినీతికి పాల్పడుతూ అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్నారని, ప్రవర్తన మార్చుకోకుంటే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెపుతామని లేఖలో హెచ్చరించింది.

పిటిసి, మంచిర్యాల

**YOUTH AWARDS:**

అత్యుత్తమ జాతీయ యువ పురస్కారాలు 2022-23 గాను యువత దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర యువజన, వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు విశిష్ట సేవలు అందించిన సంస్థలకు ఈ పురస్కారాలు ప్రదానం చేస్తారు. ఆరోగ్యం, మానవ హక్కులను ప్రోత్సహించడం, పౌరసత్వం, ప్రజాసేవా వంటి అభివృద్ధి సామాజిక సేవా రంగాల్లో సహకారం అందించిన వారికి ఈ పురస్కారాలు ప్రదానం చేస్తారు. ఈ అవార్డు గ్రహీతలకు ప్రశంసా పత్రంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి, సంస్థలకు 3 లక్షల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందజేస్తారు. అభివృద్ధి సమ్మిళిత భారతదేశంలో నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలు అందజేస్తారని డాక్టర్ మాండవీయ వీడియో సందేశంలో పేర్కొన్నారు. 2022-23 పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పోర్టల్ లో అందుబాటులో ఉంది. ఈనెల 15వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**NSD**

**BHADRADRI KOTHAGUDEM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలోని ప్రభుత్వ వైద్య కళాశాల నందు DMLT- 30, Diploma in Dialysis Technician-30 సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని ఈనెల 11వ తేదీ వరకు పొడిగించారు. ఇంటర్మీడియట్ లో బైపీసీ చదివిన విద్యార్థులు ఈనెల 11వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. పూర్తి వివరాలకు https:/Kothagudem.telangana.gov.in లేదా http://gmckothagudem.org ని చూడాలని కోరారు. అలాగే మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజీ స్పెషలిస్ట్ , పిల్లల వైద్య నిపుణులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు ఈనెల 8వ తేదిన ఇంటర్వ్యూకు హాజరుకావాలని మణుగూరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ మరో ప్రకటనలో తెలియజేశారు.

పిటిసి, కొత్తగూడెం

**TICKET**:

కొత్త అడ్వాన్స్ రైల్వే టికెట్ల బుకింగ్ నియమా నిబంధనలు ఈరోజు నుండి అమలులోకి వచ్చాయి. ముందస్తు బుకింగ్ కాల వ్యవధిని 120 రోజుల నుంచి 60 రోజులకు కుదించినట్లు రైల్వే శాఖ తెలిపింది . నిన్న సాయంత్రం వరకు చేసుకున్న టికెట్టు బుకింగ్ లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కూడా తెలిపింది . కాల వ్యవధిని 60 రోజుల అడ్వాన్స్ బుకింగ్ తగ్గించడం వల్ల ప్రయాణికులకు మరిన్ని టిక్కెట్లు అందుబాటులోకి వస్తాయని , వేచి ఉండడం తగ్గుతుందని తెలిపింది. కాగా 120 రోజుల నుంచి 61 రోజుల మధ్య చేసుకున్న అడ్వాన్సు బుకింగ్ లలో 21 శాతం టికెట్లు క్యాన్సిల్ అవుతున్నట్లు వెల్లడించింది. తాజ్ ఎక్స్ ప్రెస్, గోమతి ఎక్స్ ప్రెస్ పగటి వేళల్లో నడిచే రైళ్లలో ఇప్పటికే స్వల్పకాల అడ్వాన్స్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు రైల్వే శాఖ తెలిపింది . కాగా విదేశీ ప్రయాణికులు 365 రోజులకు ముందు చేసుకునే అడ్వాన్స్ బుకింగ్ ప్రక్రియను మార్చలేదని రైల్వే శాఖ స్పష్టం చేసింది.

NSD

**Bhadradri Kothagudem**

ఈనెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాల గుర్తింపు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈరోజు నుండి 3వ తేదీ వరకు ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబమునకు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియజేశారు. ప్రతి ఇంటి నుండి స్పష్టమైన , ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

**పిటిసి, కొత్తగూడెం**

**మెదక్ జిల్లా**

మెదక్ జిల్లాలోని చిన్న శంకరంపేట్ మండల పరిధిలో భారీ నుంచి అతి భారీ వర్షం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానీ పేరుకుపోయిన ధాన్యం కుప్పలు. రైతులు ఆరు కాలము కష్టించి పండించిన పంటను వరుణ దేవుడు గంటపాటు వర్షం పడి రైతు ఆశలు అడియాసలు చేశాడు పంట పొలాల్లో వర్షానికి వరి నేలకొరిగింది.

**పిటిసి, మెదక్**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 1ST NOV, 2024**
**SDP:HR (Released at 16:35) PAGE NO: 01**

**<u>YOUTH AWARDS:</u>** Union Minister for Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has called upon youngsters to apply for the prestigious National Youth Awards 2022-23. The award will be conferred on individuals (aged between 15 to 29) and organizations for excellent work and contribution in different fields of development and social services such as health, promotion of human rights, active citizenship and community service. The award comprises of a medal, a certificate and a cash prize of one lakh rupees to individual and a cash prize of three lakh rupees to an organization. In a video message, Dr. Mandaviya said the awards are not merely an accolade but a celebration of youth leadership in fostering a progressive and inclusive India. Application for Award 2022-23 is available on the portal of Union Ministry of Home Affairs from today till 15th of this month.NSD11

**NAMO DRONE DIDI:** Union Government has released Operational Guidelines of Central Sector Scheme Namo Drone Didi. Union Agriculture and Farmers Welfare Ministry has approved the Central Sector Scheme for providing drones to the Women Self Help Groups under Deendayal Antyodaya Yojana - National Rural Livelihoods Mission with an outlay of one thousand 261 crore rupees. The scheme aims to provide drones to 14 thousand 500 selected Women Self Help Groups during the period from 2024-25 to 2025-2026. According to the guidelines, the Namo Drone Didi Scheme will be governed at Central level by the Empowered Committee of the Secretaries of Department of Agriculture and Farmers' Welfare, Department of Rural Development and Fertilizers. Eighty per cent of the cost of drone and accessories charges up to a maximum of eight lakh rupees will be provided to the women Self Help Groups for purchase of drones. The Cluster Level Federations of Self Help Groups will raise the balance amount as loan under National Agriculture Infra Financing Facility. One of the members of the women Self Help Groups will be selected for 15 day training comprising mandatory drone pilot training and additional training for agriculture purpose for nutrient and pesticide application. The Lead Fertilizer Companies will be responsible for the States. The drones will be procured by the Lead Fertilizer Companies through a fair and transparent process. NSD 19



**TICKET**: The new train ticket advance reservation booking rules came into force from today. The Railways has reduced existing time limit for advance reservations in trains from 120 days to 60 days. However, all the bookings done till yesterday will remain intact. According to Railways Ministry, 60 day booking window will help in reducing chances of ticket hoarding, ensuring more tickets for passengers. The Ministry said, it was observed that about 21 percent of reservations done for 61 to 120 day periods were getting cancelled. Certain daytime express trains like Taj Express and Gomti Express will continue to follow lower time limits for advance reservations. The Ministry added that 365-day advance reservation booking limit for foreign tourists remains unchanged. NSD 10

**COMMISSIONER:** Hyderabad City Commissioner of Police CV Anand held an interactive meeting with Central Peace and Welfare Committee, comprising representatives from all zones of Hyderabad to discuss recent sensitive religious issues in the city. During the meeting, attendees' unanimously condemned recent disruptions caused by certain individuals and emphasised importance of respectful dialogue among communities. The meeting reinforced a collective commitment to

uphold peace and harmony in Hyderabad, ensuring that all communities feel safe, respected and valued. The members committed to strengthening communication channels between communities and law enforcement agency for effective and timely resolution of issues. The committee also proposed community engagement initiatives to foster mutual understanding and cooperation among various religious groups. Preventive strategies, including educational programs to promote tolerance and respect for diversity were discussed in the meeting. The committee addressed the dangers of misinformation and rumours, which can quickly escalate tensions, and proposed awareness campaigns to mitigate the risks. The Commissioner of Police emphasised need for a proactive approach to potential flashpoints and urged committee members to act as ambassadors of peace in their communities. He called for peace committee's cooperation in maintaining Hyderabad's harmonious atmosphere, especially in unforeseen situations, and praised their ongoing efforts to preserve the city's reputation for peace. The Peace and Welfare Committee assured its full support while combating anti-social elements. PN 21



**KTR:** Bharat Rashtra Samithi Working President Taraka Rama Rao announced plans for a major state-wide padayatra following over whelming demand from party workers. Responding to questions from netizens on social media platform X during Diwali, he assured that march would aim to strengthen BRS party and connect with citizens across Telangana. In a press statement today, he said the padayatra, is in response to similar efforts by other party leaders across India, to garner public support. During the interaction, which lasted nearly an hour, Taraka Rama Rao criticised Congress-led state government, describing it as a "curse" for Telangana. He claimed that Congress rule had stifled the State's economic growth and undermined social welfare efforts. He expressed concern over Telangana's economic decline under Congress, citing increased unemployment, an exodus of businesses, and deteriorating infrastructure across sectors. The BRS leader promised to ensure the implementation of six guarantees promised by Congress party to citizens, the party statement release said today. PN 14

**SEETHAKKA:** The state government has raised diet and cosmetic charges in all government-run hostels, including SC, ST, BC, minority, and Telangana Gurukula Vidya Institutions Society (TREIS) hostels. Panchayat Raj and Tribal Development Minister Dr Dhanasari Anasuya Seethakka issued a statement today applauding the Chief Minister Revanth Reddy for understanding the needs of students and raising the diet and cosmetic allowances by an unprecedented 40 per

cent. Calling the measure a “true Diwali gift”, the minister said increase will alleviate financial burdens on students and their families,. Education Principal Secretary Burra Venkatesham, along with secretaries from various welfare departments, expressed gratitude to Chief Minister Revanth Reddy for the increase, stating that it would significantly benefit students. They lauded the CM's directive to adjust the diet to ensure improved nutrition for students, with the new diet plans set to be implemented within ten days. The increased charges will benefit approximately 7.65 lakh students across the State. PN 16



**GOVERNOR AWARDS:** The Governor Awards for Excellence have been set up for exemplary work in the Telangana region in 4 categories. This is the first time the awards have been instituted by any Raj Bhavan in the country to recognise unrecognised exemplary services rendered by individuals and organisations. The awards for excellence is an intiative by Governor Jishnu Dev Varma. The awards will be presented at ‘At Home’ programme on the occasion of Republic Day every year. Principal Secretary of the State Governor Venkatesham informed the Media in Hyderabad today that this is for in fields of four categories, including Environment Protection, Welfare of Divyangjan, Sport and Culture. (**Sound byte-Gov.**)The award comprises Two lakh rupees and a citation. Applications will be accepted from tomorrow till 23rd this month in both on-line, and off-line. EoM 11

**HEADLINES**

1. Union Government releases Operational Guidelines of Central Sector Scheme Namo Drone Didi.
2. The Governor Awards for Excellence set up to recognise exemplary work by individual and organisation in 4 categories.
3. Hyderabad Peace and Welfare Committee reinforces a collective commitment to uphold peace and harmony in Hyderabad.
4. BRS working President to take up padayatra to strengthen party and connect with citizens across Telangana.

**ORDER**

NAMO DRONE DIDI – GOVERNOR AWARDS – COMMISSIONER –

**BREAK**

SEETHAKKA- TICKET – KTR – YOUTH AWARDS – OTHER ITEMS IF ANY.